



# పాతివ్రత్యం

ఎ. సువర్ణ

"అయిపోయింది... అంతా అయిపోయింది. నేను భయపడినట్లుగానే నాకా రోగం వచ్చిందని డాక్టర్లు నిర్ధారించారు...." అని నెత్తి నోరు బాదుకుంటూ వచ్చిన మొగుడ్ని శాంతంగా చూస్తూ 'ఏం చెప్పారు? మీకే జబ్బని చెప్పారని' అడగకుండా, కంచంలోని వంకాయ కూరతో అన్నం కలుపుకుని ముద్దలు చేసుకు తింటున్నది శాంత.

తల్లి పక్కన కూర్చుని కూతురు మాత్రం తల్లిలా శాంతంగా వుండలేదు. నోట్లో పెట్టుకోబోతున్న ఆవకాయ ముద్దను అలాగే కంచంలో పడేసి, ఆదుర్దాగా, 'ఏం జబ్బని చెప్పారండీ నాన్నగారూ...' అని అడిగింది.

కూతురుకు జవాబు చెప్పబోతున్న భర్తతో "ముందర మీరా కుర్చీలో కూర్చోండి. ఈ చల్లటి మంచినీళ్ళు తాగి రిలాక్స్ అవ్వండి" అని భార్య చెప్పినట్లే డైనింగ్ టేబులు ముందున్న ఓ కుర్చీలో కూర్చున్న రాఘవ భార్య అందించిన మంచినీళ్ళ గ్లాసు తీసుకుని మంచినీళ్ళు గటగటా తాగేశాక కాస్త నెమ్మదనిపించింది రాఘవకు.

"ఆఁ.... ఇప్పుడు చెప్పండి మహానుభావా... మీకొచ్చిన ఖాయిలా ఏమిటని డాక్టర్లు చెప్పిందీను..." అడిగింది శాంత నిదానంగా.

"నాకు చక్కెర వ్యాధి... డయాబెటిస్ అని డాక్టర్లు నిర్ధారించారు. ఇకపైన నేను తీపి పదార్థాల వాసన కూడా చూడకూడదట. అంతేకాదు, కాఫీ, టీలలో కూడా చక్కెర వేసుకోకుండా తాగాలట... మామిడి, అరటి పళ్ళ వైపు కన్నెత్తి కూడా చూడకూడదట..." భార్య కంచంలోని బంగినపల్లి మామిడిపండు ముక్కలవైపు ఆశగా చూస్తూ అన్నాడు రాఘవ...

డైనింగ్ టేబులు మీద తల ఆనించి పట్టుకు పడుకుని బాధగా కళ్ళు మూసుకున్నాడు రాఘవ.



## ఎదురుచూపులు

కొందరు హీరోయిన్లకు సక్సెస్ అనుభవం తొలిసినిమాతోనే లభిస్తుంది. మరికొందరికి కొంత కాలం తరువాత, ఇంకొందరికి అస్సలు సక్సెస్ అనుభవం ఎదురుకాకుండానే ఇండస్ట్రీ నుంచి నైదొలగాల్సిన అవసరం ఏర్పడుతుంది. హృషితాభట్ దీనిలో రెండవ కోవకి చెందిన నటిగా చెప్పుకోవచ్చు. తొలి సినిమా 'అశోకా' ఆశించినంతగా హిట్ కాలేదు. ఆ తరువాత విడుదలైన చిత్రాలు కూడా ఫట్ మనడంతో సక్సెస్ కోసం హృషితాభట్ ఎదురు చూపులు చూడక తప్పడం లేదు. హీరోయిన్‌గా తప్ప ఐటమ్ సాంగ్స్ చెయ్యనని ఖరాఖండిగా చెబుతున్న హృషితకు తమ సినిమాల్లో ఆఫర్స్ ఇచ్చేవారే కరువయ్యారు.

రాఘవకిప్పుడు యాభై సంవత్సరాల వయసు దాటింది. ఓ పెద్ద బ్యాంకులో పెద్ద ఆఫీసరుగా ఉద్యోగంలో ఉన్నాడు. ఆయనకు స్వీట్స్ అంటే మహా ఇష్టం. రోజూ బ్యాంకు నుంచి సాయంత్రం ఇంటికి వస్తూ దారిలో పుల్లారెడ్డి మిఠాయి దుకాణం నుంచి చాలా రకాల స్వీట్సు కొనుక్కుని ఇంటికి వస్తాడు. గుజరాతీలకు మల్లే పొద్దున బ్రేక్ ఫాస్ట్‌తోనూ, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్‌తోటి తప్పకుండా స్వీట్ తింటాడు రాఘవ. అలాంటి ఆయనకు, ఇంకపైన స్వీట్ తినకుండా ఎలా బతకడమా అన్న దిగులు పట్టుకుంది.

తండ్రి పడే బాధను కూతురు తట్టుకోలేక పోతున్నది. పక్కన కూర్చున్న తండ్రి భుజం మీద చెయ్యివేసి ప్రేమగా "నాన్నగారూ! మీరేం బాధ పడకండి. మీకు నేను తోడుగా ఉంటాను. మీరు తినకూడని స్వీట్సు నేనూ తినను. కాఫీలో కూడా చక్కెర వేసుకోకుండానే తాగుతాను. ఒంటిపూటే భోజనం చేస్తాను. మీతో పాటే రాత్రి పూట పుల్కాలే తింటాను." అని షేక్స్‌పియర్ కింగ్ లియర్ నాటకంలో, లియర్‌కు తన కూతుళ్ళకు తన మీద ప్రేమ ఎంత ఉందో తెలుసుకోవాలని రాజు అడిగితే, తమకు తండ్రి కంటే ఈ ప్రపంచంలో వేరెవరినీ ప్రేమించడంలేదని చెప్పినట్లుగా సింధుకు తన మీదున్న ప్రేమకు మురిసిపోయాడు రాఘవ కింగ్ లియర్‌కు లాగానే.

కూతురుకే తన మీదింత ప్రేమ ఉంటే, తనలో అర్ధ భాగం అయిన అర్ధాంగికి ఎంతో ప్రేమ ఉంటుందనుకున్న రాఘవ, "శాంతా నా కోసం నువ్వేం చేస్తావని" అడిగాడు.

శాంత ఏ మాత్రం తొణకకుండా "సరైన సమయానికి మందులు వేసుకునేట్లు చేస్తాను. రోజూ యూరిన్‌లో షుగరు శాతం ఎంత ఉందని పరీక్షిస్తాను. అవసరం అయితే ఇన్సులిన్ ఇంజెక్షన్ చేయడం నేర్చుకుంటాను" అంది. కింగ్‌లియర్ మూడో కూతురు కార్డీలియా "నాకు మొదట భర్తని ప్రేమించడం ముఖ్యం, తరవాతే తండ్రిని ప్రేమిస్తానని" చెప్పినట్లుగా చెప్పిన శాంత మాటలకు తండ్రి కూతుళ్ళిద్దరూ ఆశ్చర్యపోయారు.

మామిడి పండు టెంకను చీకుతున్న తల్లిని కోపంగా చూస్తూ, "అమ్మా నువ్వు ముందు ఆ మామిడిపండుని తినడం ఆపెయ్యి... ఎదురుగ్గా డయాబెటిస్ పేషెంటు అయిన నాన్నగారి ముందు మామిడిపండు తినడానికి నీకు మనసెలా ఒప్పుతోందమ్మా?" అని బాధగా అడిగింది సింధు.

కూతురు మాటలకు తల్లి చిరునవ్వుతో 'సింధూ! నేను లియర్ మూడో కూతురు వంటి దాన్ని. లేని ప్రేమలు ఒలకపోయడం నాకు చేతకాదు. నీకూ మీ నాన్నగారికి స్వీట్సు తినలేని చక్కెర జబ్బు వచ్చిందని బాధగానే ఉంది. అట్లా అని నేనూ ఆయన తినకూడనివన్నీ తినడం మానేస్తే ఆయనకు చక్కెరవ్యాధి నయం అయిపోతుందా సింధూ? అలా నయం అయ్యేట్లయితే నేనీ క్షణం నుంచే పళ్ళు, స్వీట్లు తినడం మానేస్తానమ్మా..." అన్న తల్లికి ఏం సమాధానం చెప్పలేకపోయినా కోపం మాత్రం తెప్పించింది.

"అంటే మహాభారతంలో గాంధారి, తన భర్త అంధుడని ప్రపంచాన్ని చూడలేదని, భర్త చూడని ప్రపంచం తనూ చూడనని కళ్ళకు గంతలు కట్టుకోవడం పాతివ్రత్యం కాదనేట్లున్నావే?"

"ముమ్మాటికీ గాంధారిది పాతివ్రత్యం కానేకాదు సింధూ. చూపులేని తన పతికి చూపు అవ్వాలే కానీ, తనూ చూపులేని దానిలా మారకూడదు. దుర్మార్గాన పోతున్న తన బిడ్డలను సన్మార్గులను చేసుకుని ఉండాలి గాంధారి, కుంతికి లాగా.

గాంధారి తను ఈ ప్రపంచాన్ని చూడనని కళ్ళకు గంతలు కట్టుకోవడం ఎలా ఉందో చెప్పనా?" అన్న తల్లిని 'ఎలా ఉందన్నట్లుగా చూసింది' సింధు.

"మహా పతివ్రత సావిత్రి, సత్యవంతుడు అల్పాయుష్కుడని తెలిసి కూడా వివాహం చేసుకుని, భర్తను సర్వకాల సర్వావస్థలందూ, కంటికి రెప్పలా కాపాడుతూ, అడవిలో భర్త మరణిస్తే భర్తతో సహగమనం చెయ్యలేదు. యముని వెంట పడి, పోరాడి భర్తను తిరిగి సజీవుని చేసింది. పాతివ్రత్యం అంటే అది... అదే నిజమైన పాతివ్రత్యం... అంతేగానీ గాంధారికి లాగా కళ్ళకు గంతలు కట్టుకోవడం కాదు." అన్న తల్లి వివరణ కూతుర్ని ఆలోచనలో పడేసింది. ❋

## రక్షిత బాధ

మోస్ట్ గ్లామరస్ ఆర్టిస్ట్‌గా పేరు తెచ్చుకున్న రక్షిత 'నిజం' దర్శకుడు తేజా చేసిన వ్యాఖ్యలకు బాధపడింది. 'నిజం'లో అసలైన హీరోయిన్ రక్షిత కాదు తాళ్ళూరి రామేశ్వరి అని వ్యాఖ్యానించడం పట్ల రక్షిత కొంచెం ఫీలయ్యింది. హీరోయిన్‌గా నటించిన తనను వదిలేసి తల్లి పాత్రలో నటించిన తాళ్ళూరి రామేశ్వరి అసలైన హీరోయిన్ అని తేజా వ్యాఖ్యానించడం తనకెలాంటి బాధ కలిగించకపోయినా, తనకు ఆప్తులైన వారు మాత్రం కొంత బాధపడ్డారని రక్షిత అంటోంది. ఏది ఏమైనా రక్షిత తేజాకు తనకు మధ్య ఏలాంటి విభేదాలు లేవని చెబుతోంది.

